www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 17 జులై 2025
5
అన్నమయ్య

ఎరువుల దుకాణాల్లో 'విజిలెన్స్' దాడులు

పురుగుమందులను సీజ్‌చేస్తున్న విజిలెన్స్ అధికారులు

ప్రజాశక్తి-కలికిరి: స్థానిక పట్టణంలోని పలు ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం కలికిరి పోలీస్ స్టేషన్ రోడ్డులోని అలీ ట్రేడర్స్, సిరి ఆగ్రో మార్ట్ ఎరువుల షాపులలో విజిలెన్స్, వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అలీ ట్రేడర్స్‌లో 12 ఎంటిఎస్ ఎరువులను వాటి విలువ రూ.2.31 లక్షలు, సిరి ఆగ్రో మార్ట్ లో 0.95 ఎం టి ఎస్ లో సేల్స్ రద్దు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. స్థానిక క్రాంతి ట్రాన్స్‌పోర్ట్‌లో ఎలాంటి బిల్లులు లేని 92,031 విలువ గల అక్రమంగా నిలవ ఉన్న ఎరువులు , పురుగు మందులు సీజ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఎడిఎ, ఎస్ ఎల్లప్ప, విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ తిరుపతి సిఐఎస్ చంద్రశేఖర్, వ్యవసాయ అధికారులు ఎం.హేమలత, ఎస్.పవన్ కుమార్, విఈఓ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

వేధింపుల సుడిలో విద్యార్థినులు

- 30 రోజుల వ్యవధిలో ముగ్గురు బలి
- అన్నమయ్యలో ఇద్దరు, కడపలో ఒకరు
- విద్యార్థినుల తల్లిదండ్రుల్లో వణుకు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో విద్యార్థినుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతోంది. జులైలో 30 రోజుల వ్యవధిలో కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు వేధింపుల బారిన పడి హత్యాచారానికి గుర వడం, అనంతరం హత్యకు గురై ఘటనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. విద్యాభ్యాసం చేయడానికి కళాశాలకు వెళ్లిన విద్యార్థినులు ప్రేమ పేరుతో వేసిన ఉచ్చులో పడడం, విహారాల పేరిట అటవీ, పర్యాటక, నదీతీర ప్రాంతాలలో వెళ్లిన అనంతరం ఆత్మహత్య, హత్యల పాలైన ఉదంతాలు తరుచుగా చోటుచేసుకోవడం తల్లిదండ్రుల్లో వణుకు పుట్టిస్తోంది.

జిల్లాలో మహిళా విద్యాభ్యాసం సవాలుగా మారింది. కడప జిల్లాలో 147 ఇంటర్మీడియట్ కళాశాలలు ఉన్నాయి. 34,272 మంది విద్యాభ్యాసం చేస్తున్నారు. 50 శాతం పైగా విద్యార్థినులు ఉన్నారు. వార్షిక ఫలితాల్లో పురుషులను అధిగమిస్తున్న తీరు పలువురిని విశేషంగా ఆకర్షిస్తోంది. తల్లిదండ్రులు విద్యార్థినులను ప్రోత్సహిస్తున్న సంగతి తెలిసిందే. కడప, అన్నమయ్య జిల్లాలో ముగ్గురి విద్యార్థినులపట్ల చోటుచేసుకున్న లైంగిక వేధింపుల బారిన పడి అసువులు బాసిన నేపథ్యం ఆందోళన కలిగిస్తోంది. ప్రతిరోజూ ఉదయం ఇంటి నుంచి కళాశాలలకు బయల్దేరిన విద్యార్థినులు తిరిగి ఇంటికి వచ్చే వరకు తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురు చూడాల్సి వస్తోంది. కళాశాలలకు తీసుకెళ్లి విడిచిపెడుతున్నప్పటికీ విద్యార్థినుల భద్రత పట్ల ఆందోళన తొలగడం లేదు. కళాశాలల భద్రత లోపమా..తల్లిదండ్రుల, పోలీసుల పర్యవేక్షణలో లోపమా అనే అంశం వెయ్యి డాలర్ల ప్రశ్నగా మారింది.

30 రోజులు.. ముగ్గురు ఆత్మహత్య?

ఈ ఏడాది జూన్ 10 నుంచి జులై 15 నాటికి 35 రోజుల వ్యవధిలో ముగ్గురు విద్యార్థినులు లైంగిక వేధింపుల బారిన పడిన ఉదంతాలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2018లో కడప జిల్లా గోపవరం మండలానికి చెందిన ఓ విద్యార్థిని పెన్నానది సమీపంలో విగతజీవిగా కనిపించడం తెలిసిందే. 2024లో బద్వేల్ పట్టణ సమీ పంలోని అటవీ ప్రదేశంలో హత్యా చారం ఆపై పెట్రోల్ పోసి నిప్పంటించిన వైనం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాన్ని కలిగించింది.

ఈ ఏడాది జూన్ 10న మదనపల్లిలోని మంజునాథ కాలనీకి చెందిన మస్కాని, జూన్ 24న మదనపల్లె పట్టణం గొల్లపల్లికి చెందిన శృతి అనే విద్యార్థి ప్రేమ పేరుతో వేధింపుల బారినపడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఉదంతం చర్చనీయాంశంగా మారింది. తాజాగా కడప జిల్లాలో గండికోట పర్యాటక ప్రదేశంలో ఓ విద్యార్థిని హత్యకు గురికావడం కలకలం రేపుతోంది. హత్య, హత్యాచార ఘటనలు చోటుచేసుకున్న అనంతరం పోలీసులు రంగప్రవేశం చేయడం, కేసును పరిశోధించి కేసులు నమోదు చేయడంతో కథ సుఖాంతం కావడం పరిపాటిగా మారింది.

సోషల్‌మీడియా ప్రభావమేనా?

ప్రపంచంలో విద్యకు ప్రాధాన్యత పెరిగిన సంగతి తెలిసిందే. ఉభయ జిల్లాలకు చెందిన విద్యార్థినులు అమెరికా, యుకె, కెనడా, ఐర్లాండ్, ఫిలిప్పీన్స్, కజకిస్తాన్, చైనా తదితర దేశాలకు విద్యాభ్యాసానికి, ఉపాధి అవకాశాలకు వలసలు వెళ్తున్నారు. మరోవైపు కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన ఇంటర్ కళాశాలలకు విద్యాభ్యాసానికి వెళ్తున్న పలువురు విద్యార్థినులు అనారోగ్యకర వాతావరణంలో అనుమానాస్పద విచిత్ర పరిస్థితి నెలకొంది. దీనికిగల కారణాలు ఏమిటని మేధావులు, ఇంటలెక్చువల్స్, పోలీస్ వర్గాలను ఆరా తీస్తే కోవిడ్-19 అనంతరం సెల్‌ఫోన్ వినియోగం పెరిగిన నేపథ్యంలో నేర ప్రవృత్తి కోరలు చాచినట్లు విశ్లేషిస్తున్నారు. సోషల్ మీడియాలో వెల్లువెత్తే క్రైమ్ సీన్లకు యువత ఆకర్షితులై నేరాలకు పాల్పడుతున్నారనే విశ్లేషణలు ఉన్నాయి. సినిమా, సోషల్‌మీడియా మాధ్యమాల్లో నేరాల సీన్లలో తప్పించుకునే విధానాలను గమనించి హత్యలు, హత్యాయత్నాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోందనే విశ్లేషణలు ఉన్నాయి.

కీలక ఆధారాలు లభ్యం

- విద్యార్థిని హత్య కేసులో ప్రియుడి పాత్ర లేదు
- మృతురాలిపై అత్యాచారం జరగలేదు
- కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ వెల్లడి

సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న కర్నూల్ రేంజ్ డిఐజి, ఎస్పి

ప్రజాశక్తి-జమ్మలమడుగు రూరల్/ఎర్రగుంట్ల

గండికోటలో ఇంటర్ విద్యార్థిని వైష్ణవి హత్య కేసులో ప్రియుడి పాత్ర లేదని కర్నూల్ రేంజి డిఐజి కోయ ప్రవీణ్ తెలిపారు. బుధవారం విద్యార్థిని హత్యపై డిఐజి ప్రవీణ్ ఎస్పి అశోక్ కుమార్, జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావులతో కలిసి దాల్మియా సిమెంట్ పరిశ్రమలోని పోలీసు గెస్ట్‌హౌస్, గండికోటలోని హరిత టూరిజంలో చర్చించారు. అనంతరం విద్యార్థిని తిరిగిన ప్రదేశాలను, మృతదేహం ఉన్న ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం పర్యాటక ప్రాంతమైన గండికోటలోని రంగనాథస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిజిపి ప్రవీణ్ మాట్లాడుతూ గండికోటలో మంగళవారం ఉదయం మృతదేహమై కనిపించిన వైష్ణవి కేసును ఛేదించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తం ఇక్కడే తిష్టవేసి విచారిస్తున్నారన్నారు. సోమవారం విద్యార్థిని ప్రియుడితో కలిసి గండికోటకు ఉదయం 8 గంటలకు వచ్చిందన్నారు. 10.40 గంటలకు ప్రియుడు లోకేష్ విద్యార్థినిని అక్కడే వదిలి పోయాడని తెలిపారు. 11 గంటలకు విద్యార్థిని రంగనాథస్వామి దేవాలయం వద్ద బ్యాగుతో తిరిగినట్లు పోలీసులు సమాచారాన్ని రాబట్టారన్నారు. ఆ తర్వాత ఏమి జరిగిందనే దానిపై బుధవారం ఉదయం కీలక సమాచారం వచ్చిందన్నారు. విద్యార్థినిపై లోకేష్ కానీ లేదా ఇతరులు కానీ ఎలాంటి అత్యాచారం చేయలేదన్నారు. విద్యార్థిని కేసు పూర్తిగా ఛేదించామని తెలిపారు. తనకు సిఎం కార్యక్రమం ఉండటం వలన చెప్పలేక పోతున్నానని సాయంత్రం ఎస్‌పి లేదా డిఎస్‌పి వెల్లడిస్తారని తెలిపారు. విద్యార్థిని వివస్త్రగా చెట్ల పొదల్లో పడేయడం చాలా బాధాకరం, దుర్మార్గపు చర్యన్నారు. సమావేశంలో జమ్మల మడుగు అర్బన్ సిఐ లింగప్ప, భాస్కర్‌రెడ్డి, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

హత్యకు గురైన విద్యార్థినికి అంత్యక్రియలు : గండికోటలో హత్యకు గురైన విద్యార్థిని వైష్ణవి అంత్యక్రియలు ఎర్రగుంట్ల మండలంలోని హనుమనగుత్తిలో కుటుంబ నిర్వహించారు. తల్లిదండ్రుల, బంధువుల రోధనలు మిన్నంటాయి.

నిందితుడిని శిక్షించాలి : ఐద్వా

ప్రొద్దుటూరు : గండికోటలో విద్యార్థినిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఐద్వా నాయకులు గురమ్మ, రమాదేవి అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ ఆఫీస్ గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మహిళల పైన దాడులు విపరీతంగా జరుగుతున్నాయని తెలిపారు. సిపిఎం ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థి వైష్ణవిని ఎవరు హత్య చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీదేవి, ఝాన్సీరాణి, విజయ కుమారి, కళావతి, మేరీ, నీతమ్మ, అన్నపూర్ణ, విజయ్ కుమార్, సాల్మన్, రాఘవ, నాగేంద్ర పాల్గొన్నారు. **కడప అర్బన్ :** వైష్ణవి హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని సిఐటియు కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులురెడ్డి, బి.మనోహర్, కోశాధికారి లక్ష్మీదేవి, ఐద్వా జిల్లా అధ్యక్షులు ఐ.ఎన్.సుబ్బమ్మలు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. అమ్మాయిలను చంపడం, హత్యాచారాలు చేయడం, దారుణానికి పాల్పడడం పరిపాటిగా మారిందని తెలిపారు. హోం మంత్రి స్పందించి హత్య చేసిన వారినిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇళ్లకు స్మార్ట్ మీటర్లు వద్దు : సిపిఎం

స్మార్ట్ మీటర్లు వద్దంటూ సిఎంకు క్యూఆర్ కోడ్ ద్వారా మెయిల్స్ పంపుతున్న ప్రజలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మా ఇళ్లకు వద్దు స్మార్ట్ మీటర్లు అంటూ ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు మెయిల్ ద్వారా లేఖలు పంపించారు. బుధవారం మదనపల్లె పట్టణంలో విజయనగర్ కాలనీ, శివాజీ నగర్, గొల్లపల్లి ప్రాంతాలలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ క్యూఆర్ కోడ్ ఆధారంగా సిఎంకు లేఖ రాశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలపై భారాలు వేసే ప్రీపెయిడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ స్మార్ట్ మీటర్లను పెట్టాలనుకున్న వైసిపి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారని పేర్కొన్నారు. నేడు కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని శరవేగంగా అమలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రయివేటు కంపెనీల్లో, సంస్థల్లో బిగించారని, ప్రజా ఆమోదం లేకుండా ప్రజల ఇళ్లకు కూడా బలవంతంగా బిగిస్తున్నారని తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్లు అనేక విధాలుగా ప్రజలకు నష్టదాయకమన్నారు. ఒక్కో స్మార్ట్ మీటర్ సుమారు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకూ ఖరీదు ఉంటుందని అన్నారు. దాన్ని ప్రతి నెలా వచ్చే కరెంటు బిల్లులో ప్రజలపైనే భారంగా వేస్తారని చెప్పారు. టైమ్ ఆఫ్ ది డే పేరుతో కరెంటు వాడకాన్ని బట్టి కూడా ఛార్జి ఏరోజుకారోజు విపరీతంగా పెరిగే అవకాశం ఉందన్నారు. సెల్‌ఫోన్లకు రీఛార్జి చేయించుకున్నట్లే కరెంటుకు కూడా రీఛార్జి చేయించుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. రీఛార్జి చేసుకోకపోతే కరెంట్ సరఫరా నిలిచిపోయే ప్రమాదం కూడా ఉందన్నారు. ఒక నెల కరెంట్ బిల్లు కట్టకపోతే రెండో నెలలో కట్టే సౌకర్యం నేడు ఉందని, స్మార్ట్ మీటర్లు పెడితే అలాంటి సౌకర్యం ఉండ దని తెలిపారు. ప్రజలకు నష్టం చేకూర్చే ఇలాంటి స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లను బలవంతంగా పెట్టాలని చూస్తే ప్రజలందరూ ఐక్యంగా వాటిని పగలగొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రభాకర్ రెడ్డి, కాలనీ ప్రజలు వెంకటాద్రి, చలపతి, శ్రీరాములు, మహేష్, విజయ్, భాగ్యమ్మ, భాగ్యలక్ష్మి, గౌరి, లలిత పాల్గొన్నారు.

పి4తో దీర్ఘకాలిక ఫలితాలు : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి-రాయచోటి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన నుంచి పుట్టిన పి4 కార్యక్రమం దీర్ఘకాలిక ఫలితాలు ఇవ్వబోతోందని కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మదనపల్లి, రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘా స్వరూప్, వైఖోమ్ నదియాదేవి, రాయచోటి ఆర్‌డిఒ శ్రీనివాస్, సిపిఒ వెంకట్, డిపిఒ రాధమ్మ, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో విజన్-2047లో భాగంగా పి4 తదితర అంశాలపై, సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా రాష్ట్ర సమగ్ర టీం సభ్యురాలు రంజుకుమారి ఓరియంటేషన్ కార్యక్రమంలో పాపులేషన్ మేనేజ్మెంట్, పర్ఫామెన్స్ ఇండికేటర్స్ సంబంధించి కలెక్టర్, అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047లో భాగంగా ముఖ్యమంత్రి 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రాన్ని సాధించడమే లక్ష్యంగా పి-4 కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. అన్నమయ్య జిల్లా జిడిపిలో 23వ స్థానంలో ఉన్న ప్రాంతమని పి4 ప్రోగ్రాం ఈ జిల్లాకు చాలా ఉపయోగకరమని పేర్కొన్నారు. బంగారు కుటుంబాల జాబితాను గ్రామసభల నిర్వహణకు కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకొని గ్రామసభలు నిర్వహించాలని పేర్కొన్నారు. బంగారు కుటుంబం అవసరాలను అంచనా వేయడానికి సర్వేలు చేపట్టాలని తెలిపారు. గ్రామసభ ధ్రువీకరణ, అవసరాల అంచనా సర్వే చేపట్టాలని పేర్కొన్నారు. పి4 పోర్టల్‌లో చేపట్టిన మార్పులు, స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్‌లో రాష్ట్ర జనరల్ బాడీ, జిల్లా చాప్టర్, నియోజకవర్గ చాప్టర్ కూర్పు తదితర విషయాలను అధికారులకు తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్ మానిటింగ్ డాష్ బోర్డు గ్రామ స్థాయిలో తయారు చేస్తామన్నారు. మండల, మున్సిపాలిటీ పరిధిలో పరిశీలించడం జరుగుతుందని, నియోజకవర్గంలో ఎమ్మెల్యే చైర్మన్‌గా, ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ అధికారులుగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో డిపిఒ రాధమ్మ, జిల్లా అధికారులు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

నకిలీ ఉద్యోగాలతో యువత అప్రమత్తంగా ఉండాలి : ఎస్పి

మాట్లాడుతున్న ఎస్పి విద్యాసాగర్‌నాయుడు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

నకిలీ ఉద్యోగాలు దొంగ అపాయింట్మెంట్ లెటర్లతో ఆన్‌లైన్ మోసాలు జరుగుతాయని నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకొని కొందరు సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. నకిలీ కంపెనీలు, దొంగ నోటిఫికేషన్లు, జాతీయ అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాల పేరిట మోసగాళ్లు డబ్బులు వసూలు చేస్తున్నారని, అధిక ఆదాయం వస్తుందన్న ఆశతో చాలామంది యువత విదేశీ అవకాశాల పేరుతో మోసాలకు గురవుతున్నారన్నారు. సైబర్ నేరగాళ్లు యుపిఎస్‌సి, ఎస్‌ఎస్‌సి, ఆర్‌బిఐ, ఎపిపిఎస్‌సి వంటి సంస్థల పేరుతో, ఇతర ఆకర్షణీయమైన సంస్థల పేరుతో దొంగ అపాయింట్మెంట్ లెటర్లు సృష్టిస్తున్నారని అన్నారు. ఒకసారి ఫీజు చెల్లిస్తే ఉద్యోగం ఖాయం అని నకిలీ వైబ్‌సైట్‌లను ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. govtjobs-career.comలాంటి ఐటి, ఇతర దేశాలలో ఉద్యోగాలు ఉన్నాయని చెప్పి ప్రాసెసింగ్ ఫీజు, వీసా చార్జీలు పేరిట పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుంటారని ఇంటర్వ్యూ లేకుండా నేరుగా ఆఫర్ లెటర్ పంపిస్తే అప్రమత్తంగా ఉండాలన్నారు. జాబ్ అప్లికేషన్ పేరిట బ్యాంక్ డీటెయిల్స్, ఒటిపిలు, ఆధార్ కార్డు, పాన్ కార్డు లాంటి వ్యక్తిగత డేటా తీసుకొని సైబర్ మోసాలకు పాల్పడతారని తెలిపారు. నిరుద్యోగ యువత ఉద్యోగ నోటిఫికేషన్లను ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ అయిన https://www.ap.gov.inలేదా https://ssc.nic.in లాంటి వెబ్‌సైట్‌లను పరిశీలించాలని తెలిపారు. ఎలాంటి ఉద్యోగానికైనా డబ్బులు అడిగితే అది మోసం కావచ్చని తెలిపారు. కుటుంబ సభ్యులు స్నేహితులకు కూడా ఇలాంటి మోసాల గురించి చైతన్యం చేసి అవగాహన పరచాలని అన్నారు. ఏదైనా సైబర్ మోసాలు జరిగినప్పుడు హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. నిజమైన ధ్రువీకరణ లేకుండా ఎలాంటి ఆర్థిక లావాదేవీలు చేయకూడదని కొత్త కొత్త రూపాలలో మోసగాళ్లు వస్తున్నారని నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు.

'శ్రీసాయి' విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి -రాయచోటి : ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ విద్యార్థులు యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితా లలో ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో యు.తపస్విని 94.3 శాతం తో మొదటి ర్యాంకు, పి.లక్ష్మీదేవి 87.3 శాతంతో రెండవ ర్యాంకు, బి.అంజలి 86.6 శాతంతో మూడవ ర్యాంకు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుంచి ఎస్. సనా 92.6 శాతం తో మొదటి ర్యాంకు, కె.యోగ దీపిక 91.6 శాతంతో రెండవ ర్యాంకు, బి.నవ్య 91.5 శాతంతో మూడవ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగామిగా నిలిచారని తెలిపారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, నాక్ బి ప్లస్, అటానమస్ హోదాలతో ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందించి ప్రతి ఒక్కరికి ఉద్యోగ, ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.వెంకటరమణ, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.నాగేంద్ర, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి శుభహాన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగాధిపతి ఎ.కరుణాకర్, అధ్యాపకులు అభినందించారు.

ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ విద్యార్థులు యూనివర్సిటి విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారని భాస్కర్ విద్యా సంస్థల చైర్మన్ ఎం.భాస్కర్ తెలిపారు. కంప్యూటర్, సైన్స్ విభాగంలో సమీర 88 శాతం మొదటి ర్యాంక్, సాజిద 86.6శాతం రెండవర్యాంక్ సానాత్ర బసుమ్ 80.5శాతం మూడవ ర్యాంకే, ఎఐ విభాగంలో సాయి దర్శిని 80.5 శాతం మొదటివ్యంక్, జాహ్నవి 19 శాతం, రెండవరాజికీ, వెంకటేష్ 78.5 శాతం మూడువ ర్యాంక్ సాధించి యూనివర్సిటి స్థాయిలో నిలిచారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సి.ఎస్.రెడ్డి, కంప్యూటరీసైన్స్ హెచ్ఒడి ప్రొఫెసర్ టి.వెంకటరత్నం, ఎఐహెచ్ఒడి ప్రొఫెసర్ సమీయా సుల్తానా అభినందించారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-రాయచోటి టౌన్ : ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీ యమని అమానత్ సేవా సొసైటీ వ్యవస్థాపకుడు షేక్ అతావుల్లా అన్నారు. బుధవారం కలకడకు చెందిన గర్భిణికి అరుదుగా ఉండే ఒ నెగెటివ్ రక్తం అవసరం కావడంతో వెంటనే స్పందించి ఫైరోజ్, శ్రీహరి, ఇమ్రాన్, శ్రీకాంత్ అనే యువకుల చేత శ్రీ దీప బ్లడ్ బ్యాంక్లో రక్తదానం చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పతి ఒక్కరూ బాధ్యతగా రక్తదానం చేయాలని కోరారు. ఆపదలో ఉన్న గర్భిణికి రక్తదానం చేయడంతో ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హిబా బ్లడ్ డోనర్స్ ఆర్గనై జేషన్ వ్యవస్థాపకుడు మాయాన మొహమ్మద్‌అలీ, ఇనామ్, షేక్ షబ్బీర్, శ్రీకాంత్, పవన్, సాబీర్, మన్సూర్ దీపా, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది బాలు, గర్భిణులు పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

రాయచోటి : ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి రాయచోటి అర్బన్

పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలన్నింటిని కార్మికులకు వర్తింప చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు, మున్సిపల్ శాటరీ విభాగం యూనియన్ అధ్యక్షుడు శంకరయ్య, పారిశుధ్య విభాగం జిల్లా అధ్యక్షుడు బి.వి.రమణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె 4వ రోజైన బుధవారం కూడా కొనసాగింది. సమ్మె చేస్తున్న మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం కార్మికులకు మద్దతుగా పారిశుద్ధ్య విభాగం కార్మికులు కూడా సమ్మెలో భాగస్వాములయ్యారు. కార్మికులంతా మున్సిపల్ కార్యాలయం ప్రధానగేటు వద్ద నిల్చుకుని ఆందోళన చేస్తూ ప్రభుత్వ నియంత పోకడలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఒ 36 ప్రకారం కార్మికులకు రూ.24,500లను వేతనంగా అందచేయాలన్నా రు. పదవీవిరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని, రిస్క్ అలవెన్సును కార్మికులందరికి వర్తింప చేయాలంటూ డిమాండ్ చేశారు. కార్మికులు చేపడుతున్న సమ్మె పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నందున గురువారం విజయవాడ సిడిఎంఎ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి కార్మికు లంతా తరలివెళ తున్నట్లు తెలిపారు. న్యాయసమ్మతమైన డిమాండ్ల సాధనకై కార్మికులు చేస్తున్న పోరాటానికి ప్రజలు తమవంతు సహాయ,సహకారాలను అందించాలంటూ కోరారు. సమ్మెకు అంగన్ వాడీ వర్కర్స్ యూనియన్, ట్రాన్స్‌కో వర్కర్స్, హమాలీ యూనియన్‌ల నేతలు భాగ్యలక్ష్మి, ఎ.వి.రమణ, మాధవయ్యలు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం రాయచోటి అధ్యక్షుడు శంకరయ్య, పారిశుద్ధ్య విభాగం నేత చెన్నయ్యతో పాటు పెద్దఎత్తున కార్మికులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

మున్సిపల్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ పురపాలక కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు అర్ధ నగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికులకు జిఒ నెంబర్ 36 ప్రకారం వెంటనే వేతనాలు పెంచాలని, కేటగిరి నిర్ణయంలో జరిగిన పొరపాట్లను జిఒఎంఎస్ నెంబర్ 11 ద్వారా సరిదిద్దాలని, ఇంజినీరింగ్, పారిశుధ్య కార్మికులందరికీ షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని, గ్రాట్యుటీ చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పి.వి.రమణ, లక్ష్మీదేవి, ప్రసాద్, ఓబయ్య పాల్గొన్నారు.

బి.కొత్తకోట : రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగు రోజుల నుంచి మున్సిపల్ కార్మికులు సమ్మె కొనసాగిస్తున్నారని, నగర పంచాయతీ కార్మికులు కూడా నిరవధిక సమ్మెలో పాల్గొంటారని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.సురేంద్రబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.వెంకట్రామయ్య పేర్కొన్నారు. నగర కార్యాలయంలో నగర పంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల న్యాయపరమైన డిమాం డ్లను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.ట హక్కుల సాధన కోసం జరిగే సమ్మెలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రాజంపేట : అర్ధ నగ్నంగా నిరసన తెలుపుతున్న కార్మికులు

బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల పరిధిలోని పన్లో పల్లె ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా సేవలందించిన సోమశేఖర్, రెండేళ్లపాటు విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, చాంద్ భాషా, రఘునాథ్, నాగ వేణుగోపాల్ రెడ్డి బదిలీపై వేరే పాఠశాలకు వెళుతుండడంతో బుధవారం వారికి ఊటుకూరు ఎంపిటిసి నాగ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగచంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని అన్నారు. ఉపాధ్యాయులుగా ఎన్నో ఏళ్లపాటు కొండ్లోపల్లి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి గ్రామ ప్రజలకు ఆత్మీయులుగా నిలిచారని తెలిపారు. ఉపాధ్యాయులు సోమశేఖర్, సుబ్బారెడ్డి, చాంద్‌భాషా, రఘునాథ్, వేణుగోపాల్‌రెడ్డిలను విద్యార్థులు, గ్రామ ప్రజలు ఎన్నటికీ మరువలేరని అన్నారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మా నించి విద్యార్థులు, గ్రామ ప్రజలకు రుచికరమైన భోజనం అందించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఎం.నరసింహులు, అంగన్వాడీ కార్యకర్త స్వర్ణలత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నందలూరు :మండలంలోని నాగిరెడ్డిపల్లి జడ్‌పి హైస్కూల్‌లో పనిచేస్తూ ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీలలో వేరువేరు పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం సాయంత్రం ఘనమైన వీడ్కోలు పలికారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వారిని శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వసాధారణమని, ఎక్కడ పనిచేసినా బాలల ఉజ్వల భవిష్యత్తుపై పాటుపడి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అభిలాషించారు. బదిలీపై వెళ్లిన ఖాదర్‌బాషా, శిల్పి ఆనందాచారి, బి రవి శంకర్ రెడ్డి, తులసీ స్వర్ణలత, రమణమ్మ, ప్రమీలా రాహేల్, ఆఫీస్ సబార్డినేట్ ఇర్ఫాన్‌లకు వీడ్కోలు పలికారు.అనంతరం వీరి స్థానంలో పాఠశాలకు విచ్చేసిన ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల, రాజేంద్ర, గాయత్రీ దేవి, డాక్టర్ శర్వాణి, సుమలత, ఆఫీసు సబార్డినేట్ నాగలక్ష్మిలకు శాలువా కప్పి, పూలు పండ్లు ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన ఖాదర్‌ఖాన్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను బుధవారం రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు, రాయచోటి పరిశీలకులు పఠాన్‌ఖాదర్‌ఖాన్ ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళి చర్చించారు. ఈ సందర్భంగా తనకు రాష్ట్ర హజ్ కమిటీతో పాటు రాయచోటి పరిశీలకులుగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు ఖాదర్ ఖాన్ వెల్లడించారు.ముస్లిం మైనార్టీలకు తగిన రీతిలో న్యాయం చేస్తామని మంత్రి నారా లోకేష్ హామీ ఇవ్వడం ఇచ్చారన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డిఇఒ

ప్రభుత్వ పాఠశాలల్లో డిఇఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-కలికిరి

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో డిఇఒ సుబ్రహ్మణ్యం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మహల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు హాజరు పట్టిక, మధ్యాహ్న భోజన పథకం నాణ్యత, మెనుపైన తనిఖీ చేశారు. అనంతరం స్థానిక జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ మౌలిక వసతులు, విద్యా ప్రగతి ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, దానికి ఉపాధ్యాయులు వారికి సహకరించాలని సూచించారు. మండల విద్యాధికారులు అన్ని పాఠశాలలను తనిఖీ చేసి ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల ప్రగతిపై పర్యవేక్షణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి కరిముల్లా, నాగార్జునరెడ్డి, సిఆర్‌పిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహంలో ఎంపిడిఒ..

రామాపురం: మండలంలోని నీలకంఠరావుపేటలోని ఎస్‌సి బాలికల వసతి గృహాన్ని ఎంపిడిఒ జాషువా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని స్టాక్‌ను, వంటశాల, డార్మెట్ రములు, మరుగుదొడ్లను పరిశీలించారు. మెనూ పరిశీలించి సంతృప్తి చేశారు. ప్రభుత్వం బాలికల విద్య వసతులు పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. పాఠశాలకు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారా అన్ని విషయాలుపై వార్డెన్ దృష్టి సాధించాలని సూచించారు పదవ తరగతి వందశాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలన్నార ఽఆయన వెంటవార్డన్ అనుపమ హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే సుపరిపాలన

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

రాష్ట్రంలో సిఎం చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తనయుడు నిచ్చల్ నాగిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గంగనపల్లి లో టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి డోర్ టు డోర్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిశ్చల్ మాట్లాడుతూ తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 13వేలు, ,దీపం పథకం కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు చొప్పున రాష్ట్రంలో కోట్ల బడ్జెట్ కేటాయించిందని, అలాగే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారం భిస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులకు, నెలకురూ.4వేలు, విభిన్న ప్రతిభా వంతులకు రూ.6వేలు కిడ్నీ డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10వేలు అందిస్తోందన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం కాబోతుందని అన్నారు. నియోజవర్గంలో ఏలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టి తీసుకువస్తే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు షేక్ ఆరిఫ్,రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎండి షఫీనాయక్ పాల్గొన్నారు.

పిఎంజెఎవైపై అవగాహన అవసరం : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి-కలకడ

రికార్డులు పరిశీలిస్తున్న డిఎంహెచ్‌ఒ

ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన, వయో వందన బీమా కార్డులపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి ఇకె వైసి చేయాలని డిఎంహెచ్‌ఒ డాక్టర్ లక్ష్మి నరసయ్య ఆదేశించారు. మండల కేంద్ర మైన కలకడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రికార్డులను పరిశీలించి సంతృ ప్తి వ్యక్తం చేశారు. పిహెచ్‌సిలోనే ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. సీసనల్ వ్యాధుల పట్ల గ్రామాలో అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మల్లికార్జున సిబ్బంది పాల్గొన్నారు.

ఇ-పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ప్రతి రైతు వేసిన పంటను తప్పనిసరిగా నమోదు చేయాలని ఎడిఎ సుబ్రహ్మణ్యం మని తెలిపారు. మండంలోని రంగంపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్య క్రమంలో ఎడిఎ సుబ్రమణ్యం మణి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ అర్హులైన రైతులు ఏదైనా సమస్యలు ఉంటే గ్రామ వ్యవసాయ రైతు సేవా కేంద్ర కు వెళ్లి తెలుసుకోవాలన్నారు. భూమిపైన సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారులు సంప్రదించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ మాట్లాడుతూ ఈ పంట నమోదు చేసుకోవడం వలన రైతులు కలిగే ఉపయోగాల గురించి వివరించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

'బిట్స్'లో ఎఐ కోర్సు ప్రారంభం

ప్రజాశక్తి-రామాపురం

మండల పరిధిలోని బండపల్లి పంచాయతీలోని భాస్కర్ ఇంజినీరింగ్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సును ప్రారంభిస్తున్నట్లు కళాశాలచైర్మన్ మనూరు భాస్కర్ తెలిపారు. అనంతపురం జెఎన్‌టియు పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్ ఇంజినీరింగ్ కళాశాలలో అన్ని కోర్సులు కంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సుకు డిమాండ్ అధికంగా ఉందని అన్నారు. జిల్లాలో తమ కళాశాలలో మాత్రమే ఎఐ కోర్స్60 సీట్లతో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మేనేజ మెంట్ కోటా కింద మరో 60 సీట్లు అదనంగా ప్రభుత్వాన్ని మంజూ రు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.

LOSS OF PASSPORT

I, KAKIMANI YADAGIRI, S/o CHANDRA SEKHAR KAKIMANI, residing at Ramireddygaripalli, Mahalrajupalli, K.V Palli Mandal, Annamayya District, A.P. I lost my original Passport Bearing File No.W2257738 on 16.06.25 while travelling from Mahal Cross to K.V Palli by bike. If any one found please contact at 8978539693.

తాగునీటి సమస్యను పరిష్కరించరూ..!

తాగునీటి కోసం పొలాల్లోకి వెళుతున్న బోంగావాండ్లపల్లె ప్రజలు

అర్ధాంతరంగా ఆగిన రోళ్లమడుగు నీరు
బొంగావాండ్లపల్లె ప్రజలకు తాగునీటి ఇబ్బందులు

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని బొంగావాండ్ల ప్రజలకు, జూనియర్ కాలేజ్ విద్యార్థులకు, తాగునీటి సమస్య తీరడం లేదు. రోళ్ళమడుగు నీరు రాకపోవడంతో మండలం ప్రజల పరిస్థితి జఠిలంగా ఉంది. ఇదివరకు అప్పుడప్పుడు రోళ్ల మడుగు నీరు సరఫరా జరిగేది. వర్షాలు పడకపోవడం వలన తాగునీటి కష్టాలు ఏర్పడుతున్నాయి. ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్య కూడా పెరుగుతుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు తీర్చమని బొంగావాండ్లపల్లి, జూనియర్ కాలేజ్ విద్యార్థులు రోడ్డుకెక్కి పోరాటం చేస్తే నీరు వచ్చే పరిస్థితి కనపడుతుందని చెబుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తాగునీటి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని రాజకీయ పెద్దలు చెప్పారని, చెప్పిన మాటలు ఓట్లు వేసే వరకే పరిమితం చేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తాగునీటి సమస్య పరిష్కరించుకుంటే అధికారులను నిలదీస్తా మనాన్నరు. విద్యార్థులను కాలేజీలో చేర్పించాలంటే తాగునీటి సమస్యతో ప్రజలు భయపడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి తాగునీటి సమస్య తీర్చాలని గ్రామ ప్రజలు విద్యా ర్థులు కోరుతున్నారు.

చెత్త సేకరణలో నిర్లక్ష్యం వద్దు : ఎంపిడిఒ

ప్రజాశక్తి నిమ్మనపల్లె

ఇంటింటా చెత్త సేకరణలో నిర్లక్ష్యం చూపవద్దని ఎ రమేష్ బాబు అన్నారు. బుధవార కొండయ్యగారిపల్లె పంచాయతీలోని వెంకోజి గారిపల్లెలో, తవళం పంచాయతీలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని డిప్యూటీ ఎంపిడిఒ బాలరాజుతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమంపై జిల్లా ఉన్నతాధికారులు సమీక్షలు నిర్వహిస్తున్నారని, చెత్త సేకరణను క్రమం తప్పకుండా చేయాలన్నారు. అధికారులు చెబుతున్నా కొన్ని పంచాయితీలలో పారిశుధ్య కార్మికులు ఇంటింటా చెత్త సేకరణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎప్పటికప్పుడు ఫోటోలను తీసి ఆన్‌లైన్‌లో పొందు పరచాలన్నారు. మురుగు నీటి కాలువలు, మురుగు కాలువ గట్లపై ఉన్న గడ్డి, వ్యర్థ పదార్థాలను వెంటనే తొలగించాలన్నారు. మంచినీటి ట్యాంక ఽలను బ్లీచింగ్‌తో శుభ్రం చేయాలన్నారు. మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయకపోతే పంచాయతీ కార్యదర్శులదే బాధ్యత అన్నారు. ప్రభుత్వం చెత్త సేకరణ విషయంలో ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజల నుంచి ఐవిఆర్‌ఎస్ ఫోన్‌కాల్స్ ద్వారా చెత్త సేకరణపై అభిప్రాయాలను ప్రభుత్వం సేకరిస్తోందని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అందరూ పని చేయా లన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గౌతమి, రాజేష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

బి.కొత్తకోట : బోరు వేసేందుకు అనుకూల ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ

బి.కొత్తకోట : మండలంలోని పలు గ్రామపంచాయతీలలో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఎంపిడిఒ కృష్ణవేణి తెలిపారు.తాగునీటి సమస్య పరిష్కరించాలని మండలంలోని వేములేటికోట పంచాయతీ, బండమీదపల్లెకు చెందిన మహిళలు ఇటీవల నిరసన తెలియజేసి వినతిపత్రం అందించారు. ఈ సమస్యపై సత్వరమే స్పందించిన ఎంపిడిఒ బుధవారం వేములేటి కోట సర్పంచ్ రవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ హేమ కుమార్, పంచాయతీ సెక్రటరీ సునీతతో కలిసి బండమీదపల్లెని సందర్శించారు. అక్కడ ప్రజలతో కాసేపు మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పల్లెలో బోరువేయడానికి అనువైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారమే తమ ప్రధాన కర్తవ్యమన్నారు.ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే కిందిస్థాయి అధికారుల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు.

బ్యాంక్ సేవలు విస్తరించాలి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి జాయింట్ మండల్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశం లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలోని అన్ని బ్యాంకులు అధికారులు, ఎంపిఎంలు, వ్యవసాయ అధికారులు, నాబార్డ్ డిడియం విజయ్‌విహారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగార్జున, డిఆర్‌డిఎ, మెప్మా అధికారులుట అంశాలపై సమీక్ష నిర్వహించారు. రైతులకు సంబంధించిన కెసిసి రుణాల రెన్యువల్, పియం ఫసల్ బీమా యోజన, స్టాండప్ ఇండియా, డ్వాక్రా సంఘాలకు రుణాల మంజూరు వంటి విషయాలపై నిర్దేశించిన టార్గెట్లు, పురోగతిపై చర్చించినట్లు తెలిపారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగార్జున మాట్లాడుతూ వర్క్‌షాప్ ద్వారా ఉపాధి అవకాశాలు సృష్టించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాలైన పిఎంఎస్, బివైపిఎం జె జెబివై, అటల్ పెన్షన్ యోజన, జన సురక్ష, ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు మరిన్ని సేవలను అందించాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎపిఎం మల్లికార్జునరాజు, వసుంధర, చంద్రకళ, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

'ఉపాధి'లో కూలీల సంఖ్య పెంచాలి : ఎపిడి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులలో కూలీల సంఖ్యను పెంచాలని ఎపిడి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ రమేష్ బాబు, డిప్యూటీ ఎంపిడిఒ బాలరాజు, ఉపాధి హామీ ఎపిఒ రమేష్ కలిసి క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై ఆరా తీశారు. పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, కూలీల సంఖ్య తక్కువగా ఉందన్నారు. అనుకున్న లక్ష్యానికి పనులు జరగాలంటే కూలీలను పెంచాలని సూచించారు. ప్రతి కూలీకి 100 రోజుల పని దినాలను కల్పించాలని, వందరోజుల పని దినాలు పూర్తి అయిన వారికి అదనంగా మరో 50రోజులు కల్పించడానికి అవకాశం ఉందన్నారు. ముందుగా 100 రోజుల పని దినాలను పూర్తి చేయడానికి కూలీలు ఉపాధి పనులలో పాల్గొనాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉపాధి కూలీకి తమ రోజువారి వేతనాన్ని గతంలో కంటే పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. సకాలంలో ప్రభుత్వం బిల్లులను చెల్లిస్తున్నాదని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు త్వరగా పూర్తి చేయడం వలన కొత్తగా పనులను గుర్తించి చేపట్టవచ్చని సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాలలో కూలీలకు అవగాహన కల్పించాలని, వారి పని దినాలను పూర్తిచేసుకునేలా చూడాలన్నారు. మండలంలోని పది పంచాయతీలకు కలిపి ప్రతిరోజు వెయ్యి మంది కూలీలు పనులలో పాల్గొనాలని సిబ్బందికి సూచించారు. కూలీలు తక్కువగా ఉన్న గ్రామాలపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. ప్రతి బుధవారం సమీక్ష జరుగు తుందని వివరించారు. కార్యక్రమంలో టిఎలు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువుకట్టపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను బుధవారం గిరిజనసంక్షేమశాఖ అధికారి పి.తేజస్విని పరామర్శిం చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రావాల్సిన నష్టపరిహారం ఇప్పించే దానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శివశంకర్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

టిబి రోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కలికిరి

మండలం లోని 15 మంది క్షయ వ్యాధిగ్రస్థులకు రెడ్డి సంక్షేమ సంఘసాధ్వర్యంలో పౌష్టికాహార కిట్లు బుధవారం మండల కేంద్రంలోని హోటల్ ధరణి ప్రాంగణంలో అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ డాక్టర్ రమేష్ బాబు, ఇతర సంఘ సభ్యులు పంపిణీ చేశారు. ఒక్కో పౌష్టికాహార కిట్‌లో బెల్లం కేజీ, శనగ గింజలు అరకేజీ, గోధుమ పిండి రెండు కేజీలు, రాగి పిండి కేజీ, ఆయిల్ అర లీటరు, కంది పప్పు అరకేజీ, శనగలు అరకేజి మొత్తం రూ.500 విలువ గల సరుకులను అందించారు. ఇలా ఆరు నెలల పాటు క్షయ రోగులకు అందిస్తామని చెప్పారు. టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా 2027సంవత్సరానికి టిబి రహిత భారత్ నిర్మించాడానికి రెడ్డి సంక్షేమ సంఘం ఎల్లవేళలా సహకరిస్తు ఉంటుందని సభ్యులు దొరబాబు రెడ్డి, అమరనాద రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సత్యనారాయణ రెడ్డి అన్నారు. అనంతరం డిప్యూటీ డిఎంహెచ్‌ఒ మాట్లాడుతూ దాతలు ఇలా ముందుకు వచ్చి పౌష్టికహర కిట్స్ అందచేయడం అభినందనీయమని అన్నారు. జబ్బు వచ్చిన తరువాత భాద పడేకంటే వ్యాధి పట్ల అవగాహన కలిగి ముందు జాగ్రత్తలు పాటించడం ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, టిబి పర్యవేక్షకులు నాగిరెడ్డి, సిహెచ్‌ఒ కృష్ణ కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-గాలివీడు : మండల పరిధిలోని ఎగువగొట్టివీడులోని తడి చెత్త, పొడి చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని బుధవారం మండల ప్రత్యేక అధికా రి పి.రత్నం పరిశీలించారు. అనంతరం గోపనపల్లి లోని అంగన్వాడి కేంద్రా న్ని తనిఖీ చేసి పిల్లలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక కెజిబివిలో విద్యార్థుల పరిస్థితి, అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాలివీడు ఆర్‌టిసి బస్టాండ్ తనిఖీ చేసి బస్టాండ్ లో ఉన్న మౌలిక సదుపాలపైన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎపిఒలు రామచంద్ర, హరిప్రసాద్ పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడపడం నేరం

ప్రజాశక్తి-పుల్లంపేట

మైనర్లు వాహనాలు నడుపుట నేరమని పుల్లంపేట ఎస్ఐ శివకుమార్ అన్నారు. కర్నూలు డిఐజి కోయ ప్రవీణ్ , ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు ఉత్తర్వులు మేరకు మండల పరిధిలోని మైనర్లు వాహనాలు నడపడంపై తదితర నియమాలపై అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు లైసెన్స్ వచ్చిన తర్వాత వాహనాలు ఇవ్వాలని లేనిచో తల్లిదండ్రులు పైన కేసులు పెడతామని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్సు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. రోడ్లపై ఆకతాయిలు మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన వారిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లకు యువత దూరంగా ఉండాలని సూచించారు. లారీలు, మ్యాక్స్ లపై లోడుతో వెళ్తున్న వాహనాలపై ఎవరు కూర్చోకూడదని అలా కూర్చున్న ఎడల కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా ముత్యాలమ్మ జాతర

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : మండలంలోని పొన్నీటిపాళ్యం పంచాయతీ రామిరెడ్డిపల్లిలో బుధవారం ముత్యాలమ్మ తల్లి జాతర ఘనంగా జరిగింది. ఈ జాతరకు మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హాజరయ్యారు. ముత్యాలమ్మ అమ్మవారికి నిసార్ అహ్మద్ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డితో కలిసి భానుప్రకాష్ రెడ్డి, గోపినాద్ రెడ్డి ఇంట విందు భోజనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చిప్పిలి నరసింహారెడ్డి, బాబి, ఈశ్వర్ నాయక్, అనంత మునిశేఖర్, బైసాని చంద్రారెడ్డి, మాజీ సైనికుడు చిప్పిలి మల్లికార్జున రెడ్డి, ఎస్‌టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

డాకుమెంట్స్ పోయినవి

నా కక్షి కర్త అయిన ఎస్. మహబూబ్ బాషా తండ్రి ఎస్. అహ్మద్ బాషా, డోర్ నెంబర్: 28-16/7, కొత్త ఇండ్లు, పుంగనూరు, మండలం, చిత్తూరు జిల్లా, ఆస్తికి సంబంధించిన డాకుమెంట్స్ నా క్లయింట్ 15-03-2025 తేదీన పుంగనూరు, కొత్త ఇండ్లులో ఇల్లు మార్చినపుడు లింకు డాకుమెంట్లు నెంబర్. 2278/2008, 3079/2004 దారిపోయినవి. ఇవి ఎవరికైనా దొరికినచో ఈ క్రింది తెలిపిన నంబర్‌కు తెలుపవలెను. తెలిపిన వారికి పారితోషకం ఇవ్వబడుతుంది. సెల్. నెంబర్: 9980040878.

షెడ్యూలు

చిత్తూరు. డి.పుంగనూరు సబ్ డి.పుంగనూరు యం.పి.పి & మండలం, పుంగనూరు మునిసిపాలిటీ, పుంగనూరు గ్రూపు, పుంగనూరు గ్రామం దాఖలాకల్గిన సర్కారు సర్వే నెంబర్.85,1-63 ఎ. సెం.పైకి 112 చ. గ. బిడువు జాగాకి చెక్కుబంది వివరాలు: తూర్పు: పి.రాజన్న జాగా,
పడమర: రోడ్డు, ఉత్తరము: చాంద్ బాషా కాలీ జా గా,
దక్షిణం: పి. రాజన్న కాలీ జాగా, ఈ మధ్యలో తూ.ప: ఇరువైపులా42 అ.లు లేక12.802 మీ. ఉ.ద: ఇరు వైపులా24 అ.లు లేక 7.315 మీ. ఈ కొలతలు గల112 చ. గ. లు గల బిడువు జాగా.

N. నాగిరెడ్డి, BA, BL
D.No: 6-79, చిప్పిలి,బెంగళూరు రోడ్డు, మదనపల్లె. 517325. అన్నమయ్య జిల్లా.
సెల్: 9866680096

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE : LAKKIREDDYPALLI

I.A.No. 86/2025
O.S.No. 10/2023

వసంత వెంకట శేషారెడ్డి, S/o వెంకట క్రిష్ణారెడ్డి, వసంతవాండ్లపల్లి, హసనాపురం గ్రామం, రామాపురం మండలం, అన్నమయ్య జిల్లా, వయస్సు 37 సంవత్సరాలు, ప్రైవేటు లెక్చరర్. ...పిటిషనర్

Vs

1. వసంత వెంకట క్రిష్ణారెడ్డి, S/o రామిరెడ్డి, వయస్సు 64 సంవత్సరాలు, వ్యవసాయం.
2. వసంత సుదర్శన్ రెడ్డి, S/o వెంకట క్రిష్ణారెడ్డి, వయస్సు 34 సంవత్సరాలు, బిజినెస్ మ్యాన్.
3. వసంత రమేష్ రెడ్డి, S/o వెంకట క్రిష్ణారెడ్డి, వయస్సు 31 సంవత్సరాలు, సాఫ్ట్‌వేర్.

అందరిది R/o వసంతవాండ్లపల్లి, హసనాపురం గ్రామం, రామాపురం మండలం, అన్నమయ్య జిల్లా.
...రెస్పాండెంట్స్ నెం.1,2,3

నోటీసు

పై నంబర్ యొక్క దావా నందు పిటీషనర్ ఫైనల్ డిక్రీ కొరకు దావా దాఖలు చేసియున్నారు. అందువలన పైన తెలిపిన రెస్పాండెంట్లు 01.08.2025వ తేదీన ఉదయం 10 గంటలకు వకీల్ (లాయర్) ద్వారా సదరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. హాజరు కాని ఎడల పరోక్షంగా తీర్మానించబడును.

వి.సి.రెడ్డెప్ప రెడ్డి
పిటిషనర్ న్యాయవాది

రాజశ్రీ రాయచోటి ఐదవ అదనపు జిల్లా జడ్జి కోర్టు

I.A.No.324/2024
in
O.S.No. 5/2022

1.చింతకుంట రాములమ్మ, 70yrs, W/o రామచంద్రారెడ్డి, మిద్దకాడపల్లి పోస్ట్, రామాపురం మండలం అన్నమయ్య జిల్లా. and 5 others.
...Petitioners/ Plaintiffs

Vs

Proposed Defendant No.99. గ్రందే నిర్మల 40yrs, D/o జయరామయ్య, D.No.60/38, గాంధీ బజార్ రాయచోటి, అన్నమయ్య జిల్లా.
...Respondent/ Proposed Defendant No.99

పబ్లిక్ నోటీస్

పైన తెలిపిన O.S.No.5/2022 లో వాదులుగా ఉన్న మా కక్షిదారులు I.A.No. 324/2024లో కోర్టు ద్వారా నోటీసులు పంపినప్పటికీ proposed Defendant No.99 గా ఉన్న మీరు నోటీసు తీసుకోకుండా తప్పించుకుని తిరుగుతున్నందువలన కోర్ట్ ఆదేశాల మేరకు పబ్లిక్ నోటీసు ఇస్తున్నాము. సదరు కేసు18.07.2025 తేదీన మీ సమాధానం కోసం వాయిదా ఉన్నది అదే రోజు ఉదయం 10.30 గం॥ల కు మీరు హాజరై సమాధానం చెప్పాలని లేనిచో మీ పరోక్షములో కేసు తీర్మానించబడునని కోర్టు ఆదేశాల మేరకు పబ్లిక్ నోటీసు పత్రిక ముఖంగా ఇవ్వడం అయినది.

T. ఈశ్వర్ M. L.
న్యాయవాది, రాయచోటి
Cell. 7013740055

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION), MADANAPALLE

O.S.No. 517/2024

J. Rama Krishna. ...Plaintiff

Vs

E.Srinivasulu. ...Defendant

SUMMONS TO THE DEFENDANT

E.Srinivasulu, S/o Bala Raju, Pokanatipalli, Kadilinathunikota (Post), H/o Pulikallu, Molakalacheruvu (Mandal)

పై కేసులో కోర్టు నుండి వచ్చు సమనులను నీవు తీసికోనందున పేపరు ప్రకటన ద్వారా 11.08.2025వ తేదీ ఉదయం 10.30 లకు నీ హాజరు నిమిత్తము ఉన్నది. నీవు హాజరు కానంతట నీ పరోక్షమున తీర్మానించబడును.

//By Order of the Court//

D. VENKATA RAMANA REDDY M.A., B.L.,
Advocate,
MADANAPALLE.
Cell: 9441574569

పండ్లతోటల పెంపకంపై దృష్టి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి : ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పండ్ల తోటల పెంపకం చేపట్టే విధంగా ఎంపిఎలు, ఫీల్డ్ అసి స్టెంట్లు దృష్టి సాగించాలని ఎపిఒ అంజనప్ప తెలిపారు. స్త్రీశక్తి భవన్‌లో సమీక్ష సమావేశం జరిగింది. గ్రామాల్లో రైతులను చైతన్య పరిచి పండ్ల తోటల పెంపకం చేపట్టే విధంగా చూడాలన్నారు. సమావేశంలో టెక్నికల్ ఫీల్డ్ అసి స్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీ వాసులతో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

బోరు వేశారు..మోటారు మరిచారు

-రాజీవ్‌నగర్ కాలనీలో నీటి ఎద్దడి

పజాశక్తి-కలకడ

మండల కేంద్రమైన కలకడ రాజీవ్‌నగర్ కాలనీలో బోరు వేసి మోటారు ఏర్పాటు చేయడం మరిచారని కాలనీ వాసులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు.స్థానిక రాజీవ్‌నగర్ కాలనీలో సుమారు వందకుపైగా కుటుంబాలు నిస్తున్నారని, తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వాపోతున్నారు. ఝరికోన ప్రాజెక్టు నుంచి వస్తున్న నీరు సైతం గత కొద్దిరోజులుగా రాకపోవడంతో తాగునీరు, నిత్యవసరానికి, పశువులకు నీటి కొరత ఏర్పడి పలు ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన కలకడలో ఉన్న టిడిపి ముస్లిం నాయకులు, కలికిరి మార్కెటింగ్ యార్డ్ డైరెక్టర్ ముబారక్ అలీ, కలకడ బూత్ కన్వీనర్ జాఫర్ హుస్సేన్, కలకడ యూనిట్ ఇంచార్జ్ వై.జిలానిబాషా కలసి రాజీవ్ నగర్ కాలనీ సందర్శించి, నీటి సమస్యపై ఆరా తీసినట్లు తెలిపారు. కాలనీ వాసులకు బోరు వేసి మోటారు వేయకుండా నీటి సౌకర్యం కల్పించకపోవడంపై సర్పంచ్ పారిజాన్, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం ఆర్డబ్ల్యూఎస్ ఎఇ మధుసూదన్, పంచాయతి కార్యదర్శి దేవేంద్రకు ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు తెలిపారు. అనంతరం వారు కూడా కాలనీని సందర్శించి వీలైనంత త్వరలో నీటి సమస్యను పరిష్కరిస్తామని కాలనీవాసులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. వారంలోగా నూతనంగా ఏర్పాటు చేసిన బోరుకు మోటారు ఏర్పాటు చేసి రాజీవ్ నగర్ కాలనీకి నీ్టిఇ ఎద్దడి లేకుండా చేస్తామని ఆర్డబ్ల్యూఎస్ ఎఇ, పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.

సిఐటియు నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీలో బోనాసి వెంకటరమణ అధ్యక్షతన బుధవారం నగర పంచాయతీ సిఐటియు నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా ఆవుల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా వర్ల శివకుమార్, కోశాధికారిగా గుడిపల్లి వెంకటేష్, కమిటీ సభ్యులుగా డి.శ్రీరాములు, బి.గోపాల్, ఎం.శ్రీనివాసులు, జి.నాగార్జున, సి.రామకృష్ణ, జి.మారతమ్మ, బి.రామలక్ష్మి, ఎన్.సాలెమ్మ, టి.లగుమక్క, ఎన్.శ్రీహరి నగర పంచాయతీ కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగర పంచాయతీ కమిటీ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే.వెంకటరామయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.సురేంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ బి.కొత్తకోట నగర పంచాయతీ నగర పంచాయతీ కార్మికుల సమస్యలపై ఎప్పుడు సమస్యలు పరిష్కరించే దిశగా ముందుంటామని అన్నారు. కమిటీ సమావేశంలో నగర పంచాయతీ కార్మికులు జి.వెంకటరమణ, అంజమ్మ, ఎస్.వెంకటరమణ, బి.రామచంద్ర పాల్గొన్నారు.

చర్మ వ్యాధి టీకాలను వేయించాలి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

పశువులలో సంక్రమించే ముద్ద చర్మవ్యాధి, బొబ్బల వ్యాధికి టీకాలను వేయించాలని మదనపల్లి పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ ఎన్.నీరజ అన్నారు. బుధవారం గుడ్లవారిపల్లెలో, తవళంలో జరుగుతున్న ముద్ద చర్మ వ్యాధి టీకాల కార్యక్రమాన్ని మండల పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులలో వచ్చే ముద్ద చర్మ వ్యాధి నివారణ కోసం టీకాలను వేయించి తమ పశువులు వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవాలని అన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులకు చర్మంపై బొబ్బలు రావడం జరుగుతుందని, అధిక ఉష్ణోగ్రత నమోదవడం వలన మేత తినకపోవడంతో పశువులు నీరసించిపోయి పాల దిగుబడి తగ్గిపోతుందన్నారు. తద్వారా పాడి రైతులకు అపార నష్టం వాటిల్లుతుందని తెలిపారు. కావున పాడి రైతులు అందరూ నాలుగు నెలలకు పైబడిన అన్ని పశువులకు టీకాలను వేయించుకోవలసినదిగా కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా పశు గ్రాసం పెంపకం, పశు భీమా వంటి కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని రైతులు లబ్ధి పొందాలన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ సురేష్, పశు వైద్య సహాయకులు మునీంద్ర, బాబా, జాకీర్, శ్రీలత పాడి రైతులు పాల్గొన్నారు. **నందలూరు:** నందలూరు పంచాయతీ ఈదరపల్లి గ్రామంలో ఆవులకు టీకాలు వేసినట్లు మండల పశు వైద్యాధికారి మాధవి లత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీకాలు వేయడం వల్ల ముఖ్యంగా ఆవులు వ్యాధి బారిన పడకుండా కాపాడవచ్చన్నారు. ఈ వ్యాధి 2 నుంచి 3 రోజులపాటు తేలికపాటి జ్వరంతో మొదలయ్యి తర్వాత శరీరం అంతటా చర్మంపై గట్టి, గుండ్రని చర్మపు ముద్దలు(నాడ్యూల్స్) 2-5 సి.యం. వ్యాసం వరకు అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలోసుదర్శన్‌రెడ్డి, ఎహెచ్ఎ జాహ్నవి పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: కుటుంబ సమస్యలతో వ్యక్తి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన బుధవారం మొలకలచెరువులో జరిగింది. బాధితుడి కుటుంబీకుల కథనం మేరకు.. ములకలచెరువుకు చెందిన నరసింహులు(54) కుటుంబ సమస్యలపై ఇంట్లో గొడవపడ్డాడు. తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు బాధితుడిని మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అందించినా పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. పోలీసులు విచారిస్తున్నారు.

మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి-గాలివీడు

పెళ్లి చేసుకుంటానని నమ్మించి కాలయాపన చేసి వాడుకొని మోసం చేశాడని ఓ మహిళ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. బాధితురాలి వివరాల మేరకు..తూముకుంట పంచాయతీ దళితవాడకు చెందిన యాలపాల రామ తులసి సత్యసాయి జిల్లా, ఎన్‌పి కుంట మండలం, నేరేడు చెరువు దళితవాడకు చెందిన ఆవుల సింహాద్రి తనను పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడని చెప్పారు. మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ పేర్కొన్నారు.

తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్‌పై దాడి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె 102 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ పై మరో డ్రైవర్ దాడి చేసి చితక బాదాడు. అంతేకాకుండా 102 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాన్ని ధ్వంసం చేసి అద్దాలు పగలగొట్టాడు. ఈ సంఘటన బుధవారం సాయంత్రం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జరిగింది. బాధితుడు పోలీసులకిచ్చిన ఫిర్యాదు మేరకు..బురకాయలకోటకు చెందిన శ్రీనివాసులు మదనపల్లె 102 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. బుధవారం తరిగొండలో తల్లీబిడ్డను వదిలి మదనపల్లె ఆస్పత్రికి తిరుగు ప్రయాణమయ్యాడు. ఆస్పత్రి ఆవరణలో వాహనాన్ని పార్కింగ్ చేసే సమయంలో పృధ్వీరాజు అనే మరో డ్రైవర్ ఫుల్‌గా మద్యం సేవించి శ్రీనివాసులుతో గొడవ పెట్టుకుని రాయితో దాడి చేసి చితకబాదాడు.102 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాన్ని ధ్వంసం చేసి అద్దాలు పగలగొట్టాడు. మరింతగా రెచ్చిపోయి చంపుతానని బెది రించి కత్తెరతో దాడికి తెగబడ్డాడు. స్థానికులు అడ్డుకుని బాధితుడిని ఆస్పత్రికి తర లించి చికిత్స చేయించారు. ఈ ఘటనపై రెండో పట్టణ పోలీసులు విచారిస్తున్నారు.

ఆర్‌టిసి బస్సు, బైక్ ఢీ : ఒకరు మృతి

ప్రజాశక్తి-చిన్నమండెం

ఆర్‌టిసి బస్సు, బైక్ ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందిన ఘటన మడలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు..మండల పరిధిలోని కేసాపురం దేవళం పేటకు చెందిన ఉసిరికాయల బాబు(38) బుధవారం సాయంత్రం చిన్నమండెం నుంచి కేసాపురం వెళుతున్న సమయంలో దేవపట్ల క్రాస్‌కు ఆర్‌టిసి బస్సు ఢీకొందని అన్నారు. తీవ్రంగా గాయపడిన బాబును రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో మృతి చెందినట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన శీను అనే తీవ్రంగా గాయపడటంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.